# నాలుగు సువార్తలు యేసును గూర్చి సాక్ష్యమిస్తాయి

## నాలుగు సువార్తలలో ఉన్నపోలికలేమిటో, భేదాలేమిటో గ్రహించండి.

పిల్లలకు బోధించేవారు G2b చదివి అధ్యయనం చేయాలి.

దేవుని వాక్యం మరియు ప్రార్థన ద్వారా మిమ్మల్ని మీరు సిద్ధపర్చుకోండి.

**ప్రార్థన :** పరిశుద్ధమైన తండ్రీ, నీ కుమారుడైన యేసును గూర్చి మాకు సాక్ష్యమిచ్చావు మరియు మాకు నాలుగు సువార్తలిచ్చావు. వాటిని గ్రహించి, లోబడి ఇతరులకు వాటిని బోధించడానికి మాకు కృప దయచేయి.

## 1. నేపథ్యం

- ప్రాచీన కాలం నుండి ఒక్కరి సాక్ష్యం కన్నా ఎక్కువ మంది సాక్ష్యాలు బలమైనవిగా పరిగణించబడుతున్నాయి. మోషే ధర్మశాస్త్రాన్ని అనుసరించి న్యాయస్థానంలో విచారణ జరిగేటప్పుడు ఇద్దరు లేదా ముగ్గురు సాక్షులు అవసరం.
- యేసు జీవితం మరియు బోధనల విషయంలో పరిశుద్ధాత్ముడు మనకు నాలుగు సాక్ష్యాలనిచ్చాడు. వారే మార్కు, మత్తయి, లూకా మరియు యోహాను అనే నాలుగు సువార్తల గ్రంథకర్తలు.
- ఈ నలుగురు సువార్త రచయితలు యేసు ఈ లోకంలో ఉన్నప్పుడు జీవించారు. వారిలో ముగ్గురు ఆయనను వ్యక్తిగతంగా బాగా ఎరిగినవారు. లూకా మాత్రం యేసును గూర్చిన సత్యాలను వివరాలను పరిశోధించాడు. (లూకా 1:1–3) కాబట్టి నాలుగు సువార్తలు కూడ ప్రత్యక్ష సాక్ష్యాలు. అంటే చాలా బలమైన సాక్ష్యాలు.
- కొన్ని సంఘటనలను, అంశాలను నలుగురు రచయితలూ తమ సువార్తలలో వ్రాశారు. అలాగే ప్రతి ఒక్కరు ఇతరులు వదిలేసిన విషయాలను తమ సువార్తలో పొందుపరిచారు. అయినా నాలుగు సువార్తలు కలిపి ఒకే సత్యసువార్తను, ఒకే నిజమైన జీవిత గాథను వివరిస్తున్నాయని అందరూ ఒప్పుకొంటారు.
- శతాబ్దాల తర్వాత ఇతర మతాలు యేసును గూర్చిన వాస్తవాలను మార్చడానికి ప్రయత్నించాయి. అయితే మనం ఈ నాలుగు సువార్తలను నిజమైన ప్రామాణిక గ్రంథాలుగా నమ్మవచ్చు.



17 వ శాతబ్ద ప్రసిద్ధి చెందిన చిత్రపటము

**లూకా 1:–4** నుండి సువార్తలు ఏ విధంగా వ్రాయబడ్డాయో తెలుసుకోండి.

ప్రతి సువార్త యొక్క గ్రంథకర్త పేరును మరియు వ్యక్తిత్వ లక్షణాలను **కంఠస్థం చేయండి.**

### మార్కు

- యేసు సిలువ వేయబడినప్పుడు మార్కు యవ్వనప్రాయంలో ఉన్నాడు.
- అతడొక యూదా కుటుంబానికి చెందినవాడు, యేసును చూశాడు మరియు అపొస్తలుడైన పేతురును వ్యక్తిగతంగా బాగా ఎరిగినవాడు.

- ఆ తర్వాత అతడు అపొస్తలుడైన పౌలుతో కలిసి పరిచర్య చేశాడు. బహుశా మిగిలిన గ్రంథకర్తల కన్నా ముందుగా అతడు తన సువార్తను వ్రాశాడు.
- సువార్త గ్రంథాలలో మార్కు వ్రాసిన సువార్త చిన్నది. దీనిలో యేసు చేసిన కార్యాలు మరియు ఆయన కార్యకలాపాలు ప్రధానంగా వివరించబడ్డాయి. రోమీయులకు అధికారం ఎంతో విలువైంది. వారు మార్కు సువార్త చదవడానికి ఇష్టపడతారు.

## మత్తయి

- మత్తయి గంభీరంగా ఉండే యూదుడు. యేసు అతన్ని చూసి "నన్ను వెంబడించు" అని చెప్పేదాకా పన్ను వసూలు చేసే అధికారిగా పనిచేశాడు. (సుంకపు గుత్తదారు)
- మార్కు సువార్తలోని కొన్ని విషయాలను అతడు కూడా వ్రాశాడు. అయితే వాటితోపాటు తనకు వ్యక్తిగతంగా తెలిసిన మరెన్నో విషయాలను దానిలో చేర్చాడు.
- యేసు ప్రభువును గూర్చిన ఎన్నో వివరాలను, మరెన్నో సంఘటనలను యూదులు చక్కగా గ్రహించేలా అతడు వ్రాశాడు.

## లూకా

- లూకా ఒక వైద్యుడు. యూదుడు కాదు. యేసు మరణించి తిరిగి లేచిన తర్వాత ఆయన యందు విశ్వాసముంచాడు.
- అతడు అపొస్తలుడైన పౌలుతోపాటు ప్రయాణించాడు. యూదయలోని చెఱసాలలో పౌలు బంధించబడినప్పుడు లూకా ఆ ప్రాంతమంతా పర్యటించి యేసును ప్రత్యక్షంగా చూసిన వారి అనుభవాలను మరియు ఆయనను గూర్చిన వివరాలను పరిశోధించి తెలుసుకొన్నాడు.
- లూకా యేసును గూర్చిన ఎన్నో వివరాలను వ్రాశాడు. ఆయన ఎవరెవరిని కలుసుకొన్నాడో విపులంగా గ్రంథస్థం చేశాడు. అంటే అతడు యూదయలో కలుసుకున్న ప్రత్యక్ష సాక్షుల కథనాలను చాలా జాగ్రత్తగా విన్నాడని అర్థమవుతుంది.
- యూదులు కాని వారికి బాగా హత్తుకొనే విధంగా అతడెన్నో చారిత్రాత్మక మరియు వైద్యపరమైన అంశాలను తన సువార్తలో జోడించాడు.

## యోహాను

- యేసును కలుసుకొనేంత వరకు యోహాను బాప్తిస్మమిచ్చే యోహానుకు శిష్యుడు ఆ తర్వాత అతడు యేసుకు అతి ప్రియమైన శిష్యుడయ్యాడు.
- యోహాను చాలా సంవత్సరాలు జీవించాడు. తాను చనిపోక ముందు, ఇతర సువార్తల రచయితలు తమ సువార్తలలో వ్రాయకుండా వదిలేసిన విషయాలను పొందుపరుస్తూ సువార్తను వ్రాశాడు.
- ఏ నేపథ్యానికి చెందిన క్రైస్తవుడైనా చదివి ఆనందించగలుగునట్లు యేసు మాట్లాడిన సుదీర్ఘ ప్రసంగాలెన్నింటినో అతడు వ్రాశాడు.

నాలుగు సువార్తలు కలిసి యేసు జీవితంలోని ప్రాముఖ్యమైన ఘట్టాలను, ఆయన బోధనలను, ఆజ్ఞలను మరియు వాగ్దానాలను గ్రంథస్థం చేశాయి.

- యేసు ఏ విధంగా సిలువ వేయబడ్డాడో, ఏ విధంగా పాతిపెట్టబడ్డాడో, ఏ విధంగా పునరుత్థానుడై తిరిగి లేచాడో ఏ విధంగా అనేకులకు కనబడ్డాడో సువార్తలన్నీ వివరించాయి.
- మనం ఇతరులకు సువార్తనందించాలంటే నాలుగు సువార్తలలోని సంఘటనలను చదవడం లేదా చెప్పడం ఒక ప్రభావ వంతమైన విధానం.

**2. మీతోటి పనివారితో కలిసి రాబోయే వారం కొరకు కార్యక్రమాలను రూపొందించుకోండి :**

నాలుగు సువార్తల రచయితలెవరో, వారి రచనలలో పోలికలేమిటో తేడాలేమిటో చర్చించండి.

- విశ్వాసుల ఇండ్లను, అవిశ్వాసుల ఇండ్లను దర్శించండి.
- యేసును స్వయంగాఎరిగిన వారు చెప్పిన వాస్తవాలను సువార్తలు చిత్రించాయని అందరికి వివరించండి.
- ఏదైనా ఒక సువార్త గ్రంథాన్ని అవిశ్వాసులకు అందించండి.
- సువార్తలనేవిధంగా అధ్యయనం చేయాలో వివరించే ప్రణాళికను విశ్వాసులకు అందించండి.

**3. రాబోయే ఆరాధన సమయం కొరకు మీ జత పనివారితో కలిసి కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

పిల్లలు తాము సిద్ధపర్చిన నాటికను ప్రదర్శించాలి మరియు ప్రశ్నలడగాలి.

నాలుగు సువార్తలు కూడ వాస్తవంగా జరిగిన చరిత్ర అని ఏ విధంగా చెప్పవచ్చో, మరియు అబద్ధ దేవుళ్ళను గురించి గానీ లేదా ఎవరికో వచ్చిన కలను గానీ వివరించే ఇతర మత గ్రంథాల కన్నా సువార్తలు ఎంత భిన్నమైనవో వివరించండి.

నలుగురు విశ్వాసులు మత్తయి,మార్కు, లూకా, యోహానుల పాత్రలు ధరించాలి. వారు తమనుతాము పరిచయం చేసుకొని పాఠం మొదటి భాగంలో వారిని గూర్చి ఇవ్వబడిన వివరాలను చెప్పాలి.

**మార్కు** : నేను మార్కును, పౌలు బర్నబాల మొదటి మిషనరీ యాత్రలో నేను వారితో కూడ వెళ్ళాను. కాని ఆ తర్వాత భయపడి వెనుకకు వచ్చేశాను. అందువల్ల పౌలు చాలా రోజులు నాపై కోపంతో ఉన్నాడు కాని చివరకు నన్ను క్షమించి నా సహాయం తీసుకొన్నాడు.

**మత్తయి** : నేను అపోస్తలుడనైన మత్తయిని. నన్ను లేవి అని కూడా అంటారు. నేను రోమా ప్రభుత్వ పక్షంగా పన్ను వసూలు చేసేవాడిని. అందువల్ల యూదులకు నేనంటే చాలా కోపముండేది. నేను యేసును వెంబడించేంత వరకు నాకెంతో మంది దుష్ట స్నేహితులుండేవారు.

**లూకా** : నేను డాక్టరు లూకాను. వృత్తిపరంగా వైద్యున్ని. చాలా మంది గ్రీకులవలె నేను కూడా యేసు బోధనలను లోతుగా పరిశీలించడానికి ఇష్టపడతాను. మేము యేసును గూర్చి వివరించి వారిని సంఘాలుగా ఏర్పరచినప్పుడు వివిధ దేశాలకు చెందిన ప్రజలను పరిశుద్ధాత్ముడు రూపాంతరం చెందిచడం చూశాం.

**యోహాను** : నేను యోహానును. యేసు యొక్క ఖాళీ సమాధి దగ్గరకు మొదట చేరిన శిష్యున్ని నేనే. హతసాక్షిని కాని ఏకైక శిష్యున్ని కూడ నేనే. దేశబహిష్కరణ నొందినప్పటికీ, వృద్ధుడనై దీర్ఘకాలం జీవించి యేసు సందేశాలను గ్రంథస్థం చేయడానికి దేవుడు నాకు కృపనిచ్చాడు.


సువార్తలలో వివరించబడిన సంఘటనలు తమకేవిధంగా సహాయపడ్డాయో విశ్వాసులు వివరించాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి మత్తయి 27:27–31 చదవండి. యేసు పొందిన శ్రమలు మన పాపాలను బట్టి మనం అనుభవించవల్సిన శిక్షయే అని వివరించండి. ఆయన మన కొరకు శ్రమపడి మరణించాడు. మనం ప్రభురాత్రి భోజనాన్ని ఆచరించినప్పుడెల్లా ఈ విషయాన్ని జ్ఞాపకం చేసుకొంటామని చెప్పాలి.

అందరు కలిసి యోహాను 8:31–32ను **కంఠస్థం చేయాలి.**



**మత్తయి**



**మార్కు**



**లూకా**



**యోహాను**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net